# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
# A.P. UNITED TEACHERS' FEDERATION

Recognised by the Govt. of A.P. Vide G.O. 15 Edn, Dt. 13.01.1988, Permanent Member of A.P.S.C.S.J. Staff Council vide G.O.Ms.No.287, G.A.D. Dt.9.7.1997

(AFFILIATED TO SCHOOL TEACHERS' FEDERATION OF INDIA)

Chennupati Bhavan, Gaganmahal Road No.7, Domalguda, Hyderabad-29, Ph: 040-27677242. email:aputf2000@yahoo.com, Website: aputf.org

President : N. NARAYANA 9490300577 | General Secretary : I. VENKATESWARA RAO 9490300570

Honry.President Ch. Subhash Chandra Bose | Associate President P. Babu Reddy | Associate President M. Samyukta | Treasurer P. Manik Reddy | Secretary & Chief Editor Ch. Ravi


Lr. No. Date 25.08.2011

**శ్రీయుత ముఖ్యకార్యదర్శి వారికి,**
ఆర్థిక శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాద్.

**ఆర్యా !**

**విషయం :** ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీము – 6/12/18/24 సం॥ల ప్రమోషన్ స్కేళ్ళ మంజూరి సందర్భంలో వ్యక్తమౌతున్న సందేహాలు, ట్రెజరీ అధికారుల అభ్యంతరాలను నివృత్తి చేయుటకై అభ్యర్థన.

**సూచిక :** 1. జి.ఓ. ఎంఎస్. నం. 96 ఆర్థిక, తేది. 20.05.2011
2. జి.ఓ. ఎంఎస్. నం. 93 ఆర్థిక, తేది. 03.04.2010.
3. ప్రభుత్వ మెమో నం. 020091/125/PC II/2011 ఆర్థిక శాఖ, తేది. 17.08.2011.

***

పై సూచన '1' ద్వారా విడుదల చేయబడిన రివైజ్డ్ ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమును అమలు జరిపే క్రమంలో మంజూరి అధికారులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ట్రెజరీ అధికారులు కూడా అభ్యంతరాలతో క్లైములను అనుమతించుటలేదు. ఈ విషయమై ఆర్థిక శాఖ కొన్ని సందేహాలను నివృత్తి చేస్తూ సూచన '3'లోని మెమోను విడుదల చేసినందుకు ధన్యవాదములు.

ట్రెజరీ అధికారులు వ్యక్తం చేస్తున్న మరికొన్ని అభ్యంతరాలను, వాటిపై యుటియఫ్ అభిప్రాయాలను ఇక్కడ పేర్కొంటూ తమ దృష్టికి తెస్తున్నాము.

1. SPP-IB/SAPP-IB స్కేలు మంజూరు అనంతరం సాధారణ వార్షిక ఇంక్రిమెంటు తేదీ కొనసాగుతుందా?

   **యుటియఫ్ అభిప్రాయం :** అవును, కొనసాగుతుంది.

   **ఉదా :** 1.03.2009 నాడు 18 సం॥ల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగికి జి.ఓ.నం. 96, తేది. 20.05.2011 ప్రకారం 1.02.2010 నాడు SPP-I 'B' స్కేలు మంజూరు చేస్తారు. అతని సాధారణ వార్షిక ఇంక్రిమెంటు తేదీ 1.03.2010 నాడు ఇంక్రిమెంటు విడుదల చేయాలి. కానీ ట్రెజరీ అధికారులు SPP-I 'B' మంజూరైన 12 నెలల అనంతరం (1.02.2011న) మాత్రమే ఇంక్రిమెంటు విడుదల చేయాలంటున్నారు. ఇది అన్యాయము. ఆ కారణంగా ఉద్యోగి 11 నెలలు ఆలస్యంగా ఇంక్రిమెంటు పొందాల్సి వస్తున్నది. జి.ఓ.నం. 96, తేది. 20.05.2011నందు ఆ విధమైన నిబంధన ఏదీ విధించలేదు.

2. జి.ఓ. ఎంఎస్.నం. 96 ఆర్థిక, తేది. 20.05.2011న విడుదలైనందున, జి.ఓ. ఎంఎస్. నం. 93 ఆర్థిక, తేది. 03.04.2010లోని నిబంధనలు అమలులో లేవని అంటున్నారు.

Contd-2

**యుటియఫ్ అభిప్రాయం :** జి.ఓ. 96 ద్వారా 3 దొంతరలుగా ఉన్న ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీము 4 దొంతరలుగా మారింది. కానీ జి.ఓ. 93లోని ఇతర నిబంధనలన్నీ యధాతథంగా వర్తిస్తాయి.

**ఉదా :** ఒక సీనియర్ ఉద్యోగి 2009 జనవరిలో SPP-I ప్రయోజనం పొందకుండా ప్రమోషన్ పొందాడు; జూనియర్ ఉద్యోగి 01.03.2010 నాడు SPP-I 'A' స్కేలు తీసుకొన్న అనంతరం జూన్ 2010న ప్రమోషన్ పొందాడు. ఇటువంటి సందర్భంలో జి.ఓ. 93 ప్రకారం సీనియర్ జూనియర్ వేతనంతో సమానంగా స్టెప్పింగ్ అప్ ఆఫ్ పే పొందే వీలున్నది. కానీ జి.ఓ. 96నందు స్టెప్ అప్ గురించి ప్రస్తావించలేదనే కారణంతో స్టెప్‌అప్ కేసులను అనుమతించటం లేదు.

3. 01.02.2010కి ముందే 24 సం॥ల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగికి 2వ స్థాయి ప్రమోషన్ పోస్ట్ అర్హతలు లేని కారణంగా SPP-II స్కేలు మంజూరు చేయలేదు. అటువంటి వారికి జి.ఓ. 96 ప్రకారం 01.02.2010 నాడు SPP-I 'B' (18 సం॥ల అదనపు ఇంక్రిమెంటు) మంజూరు చేయవచ్చా?

**యుటియఫ్ అభిప్రాయం :** అవును మంజూరు చేయవచ్చు.

**ఉదా :** ఒక ఎస్‌జిటి ఉపాధ్యాయుడు 1984 ఫిబ్రవరిలో నియామకమై ఫిబ్రవరి 2000 నాడు SPP-I స్కేలు పొందాడు. ఫిబ్రవరి 2008 నాటికి 24 సం॥ల సర్వీసు పూర్తయింది. కానీ ఆనాటికి సర్వీసు నిబంధనల ప్రకారం ద్వితీయ స్థాయి ప్రమోషన్ (హైస్కూల్ హెచ్‌ఎం) పదోన్నతికి అవసరమైన అర్హతలు లేనందు వల్ల SPP-I స్కేలులోనే కొనసాగుతున్నాడు. జి.ఓ. 96 ప్రకారం SPP-I 'B' పొందుటకు ఏ విధమైన అదనపు అర్హతలు అవసరం లేనందున అతనికి 1.02.2010 నుండి SPP-I 'B' మంజూరుకు అర్హత వుంటుంది.

4. ఉపాధ్యాయులకు సర్వీసు నిబంధనల ప్రకారం పదోన్నతికి పరిగణించే అర్హతలు, మినహాయింపులను ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళకు వర్తింపజేయాలా? లేదా?

**యుటియఫ్ అభిప్రాయం :** అవును. జి.ఓ. 93లోని పేరా 4 ప్రకారం అవకాశం ఉన్నది.

**ఉదా :** విద్యాశాఖ తాత్కాలిక సర్వీసు నిబంధనలు జి.ఓ.ఎంఎస్.నం. 9/10, తేది. 23.01.2009 మరియు 19/20, తేది. 27.01.2009ల ప్రకారం డిగ్రీ, బిఇడి కలిగి 50 సం॥ల వయసు నిండిన స్కూల్ అసిస్టెంట్లకు హైస్కూల్ హెచ్‌ఎం ప్రమోషన్ ఇస్తున్నారు. (ఎస్‌జిటి నుండి ఎస్ఏలుగా ప్రమోటైన వారికి 2వ ప్రమోషన్‌గా) కానీ అవే అర్హతలు కలిగిన ఎస్‌జిటిలకు ఏఏఎస్ ప్రకారం SAP-II స్కేలు ఇవ్వకుండా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

పై అంశాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం సందేహాలను నివృత్తి చేస్తూ వివరణ ఉత్తర్వులు విడుదల చేయాలని కోరుతున్నాము.

భవదీయులు

**(ఎన్. నారాయణ)**
అధ్యక్షులు

**(ఐ. వెంకటేశ్వర రావు)**
ప్రధానకార్యదర్శి